తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## కన్నుల పండువగా గౌరమ్మ

శ్రీకాళహస్తి, డిసెంబర్ 27 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న ధనుర్మాస పూజల్లో భాగంగా గొబ్బెమ్మ గ్రామోత్సవంను కన్నుల పండువగా నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని అలంకారమండపంలో ముస్తాబు చేసారు. బోయిలు మోసుకుంటూ శివయ్య గోపురం నుంచి రాజగోపురం నుంచి వాహనాల మండపంలో వాహనంపై అధిరోహింపజేసి గ్రామోత్సవం నిర్వహించారు. ఉత్సవంతో పాటు టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, దఫేదార్ రాజాలు వెంటరాగా ఉత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ట్రాఫిక్‌ను ఎఎస్ఐ జనార్ధన్‌నాయుడు పర్యవేక్షణలో నిర్వహించారు. ఊరేగింపు నాలుగుమాడావీధుల్లో సాగింది.

## పెన్షన్ల రద్దుపై సిపిఐ వినూత్న నిరసన

చిత్తూరు, డిసెంబర్ 27 ప్రభాతవార్త:



అవ్వ, తాతలకు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పంగనామాలు పెట్టారని సిపిఐ నాయకులు కలెక్టరేట్ ఎదుట మంగళవారం వినూత్నంగా తిరునామాలు పెట్టుకొని నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు జనార్ధన్, నాగరాజులు మాట్లాడుతూ నవరత్నాలు కార్యక్రమంలో అవ్వతాతలకు పెన్షన్లు మంజూరు చేసిన సిఎం ప్రస్తుతం నిబంధనల పేరిట పెన్షన్లను తొలగించడం అన్యాయన్నారు. పెన్షన్లకు కరెంటు బిల్లుతో లింకు పెట్టి రద్దు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గోపినాథ్, మణి, సత్యమూర్తి, మార్కొండయ్య, విజయగౌరి, కుమారి, జమిలాబీ, రమాదేవి, బాలాజీరావు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా పథకాలు

### పేదరికమే ప్రామాణికంగా లబ్దిదారుల ఎంపిక
### డిప్యూటీ సిఎం నారాయణస్వామి, మంత్రి రామచంద్రారెడ్డి

చిత్తూరు, డిసెంబర్ 27 ప్రభాతవార్త:

పేదరికమే ప్రామాణికంగా నిరుపేదలకు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని డిప్యూటీ సిఎం నారాయణస్వామి, రాష్ట్ర భూగర్భగనులు, అటవీ, విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలు అన్నారు. ద్వైవార్షిక నవరత్నాల సంక్షేమ పథకాలు అమలులో భాగంగా రెండవ సారి లబ్దిదారులకు లబ్ది చేకూర్చే కార్యక్రమంను మంగళవారం తాడేపల్లి సిఎం క్యాంపు కార్యాలయం నుండి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వర్చువల్ విధానంతో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా స్థాయిలో చిత్తూరు కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిప్యూటీ సిఎం నారాయణస్వామి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఇన్‌ఛార్జ్ కలెక్టర్ వెంకటేశ్వర్, ఎంపీ రెడ్డప్ప, జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, రాష్ట్ర ప్రభుత్వ విదేశీ వ్యవహారాల సలహాదారులు, మాజీ ఎంపి జ్ఞానేంద్రరెడ్డి, ఎమ్మెల్సీ భరత్, మేయర్ అముద, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయానందరెడ్డి, టిటిడి సభ్యులు పోకల అశోక్‌కుమార్, చుడా ఛైర్మన్ పురుషోత్తంరెడ్డి, జడ్పీ వైస్ ఛైర్మన్ రమ్య, డిఆర్‌డిఎ పిడి డిఎంకె తులసి, మెప్మా పిడి రాధమ్మ, జడ్పీ సిఇఒ ప్రభాకర్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం నారాయణస్వామి మాట్లాడుతూ అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు మంజూరులో భాగంగా జిల్లాకు 2,670 కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యాయన్నారు. 300 విద్యుత్ యూనిట్ల కంటే ఎక్కువ విద్యుత్ వినియోగం చేసి వుంటే అలాంటి వారికి నోటీసులు ఇవ్వడం జరుగుతుందని, దీనిపై అపోహలు వద్దని, ఎదైనా లోటుపాట్లు వుంటే సరిచేసి అర్హులై ప్రతి ఒక్కరికి పెన్షన్ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందన్నారు. చిత్తూరులో మూతపడ్డ సహకార పాల డైరీని పునరుద్ధరించి పాడి రైతులకు మేలు చేకూర్చాలని సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిర్ణయించారన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేకంగా స్మశాన వాటికలు ఏర్పాటుకు జిఓ జారీ చేసిన ఘనత సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ అర్హులైన ఏ ఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం కాకుడదనే ఉద్దేశంతో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ద్వైవార్షిక నవరత్నాల సంక్షేమ పథకం అమలుకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 2.79 లక్షల మంది లబ్దిదారులకు 590 కోట్ల రూపాయలు లబ్ది చేకూరనుందన్నారు. జిల్లాలో ఈ పథకం ద్వారా 48,590 మంది లబ్దిదారులకు 70.44 కోట్ల రూపాయల లబ్ది చేకూరనుదన్నారు. పేదరికమే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి అందరు రుణపడి వున్నామన్నారు. లబ్దిదారులను అనర్హులుగా గుర్తించడానికి ముందు వారికి నోటీసులు జారీ చేయడం జరుగుతుందని, సరైన సంజాయిషీ ఇస్తే పథకాలు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. ఇన్‌ఛార్జ్ కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ పథకాలకు అర్హులై వుండి ఈ ఏడాది జూన్ నుండి నవంబర్ వరకు అమలైన సంక్షేమ పథకాలకు సంబంధించిన లబ్దిని డిసెంబర్ నెలలో అందించడానికి సిఎం చర్యలు తీసుకొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, బిసీ సంక్షేమ శాఖ అధికారి రబ్బానీ, బిసీ కార్పొరేషన్ ఇడి సుబ్రమణ్యం, ప్రజాప్రతినిధులు, లబ్దిదారులు పాల్గొన్నారు.




సంక్షేమ పథకాల మెగా చెక్కును లబ్దిదారులకు అందజేస్తున్న డిప్యూటీ సిఎం నారాయణస్వామి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తదితరులు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఘనస్వాగతం



ప్రధాన న్యాయమూర్తికి స్వాగతం పలుకుతున్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ

రేణిగుంట, డిసెంబరు 27 ప్రభాతవార్త:

భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి డా. ధనంజయ వై చంద్రచూడకు రేణిగుంట(తిరుపతి) అంతర్జాతీయ విమానాశ్రయంలో మంగళవారం ఘన స్వాగతం లభించింది. మంగళ, బుధ వారాల్లో ఆయన తిరుపతి జిల్లాలో పర్యటన నిమిత్తం వచ్చారు. ఆయనకు రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఏపీ హై కోర్టు లక్ష్మణరావు, చిత్తూరు ఉమ్మడి జిల్లా జడ్జి భీమరావు, టీటీడీ ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణరెడ్డి, ఎస్పీ పరమేశ్వరరెడ్డి, జేసీ డి.కె.బాలాజీ, మూడవ అడిషనల్ జిల్లా జడ్జి వీర్రాజు, ప్రోటోకాల్ మేజిస్ట్రేట్ కోటేశ్వరరావు, శ్రీకాళహస్తి ఆర్డీవో రామారావు అడిషనల్ ఎస్పీ కులశేఖర్, జిల్లా బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ దినకర్ తదితరులు ఘన స్వాగతం పలికారు.

### రూ.17 లక్షల విలువైన

## ఎర్రదుంగలు పట్టివేత

### నలుగురు స్మగ్లర్లు అరెస్టు



చిత్తూరు, డిసెంబర్ 27 ప్రభాతవార్త:

చిత్తూరు డిఎస్పీ శ్రీనివాసమూర్తి పర్యవేక్షణలో ఈస్ట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మద్దయ్యాచ్చారి ఆధ్వర్యంలో పెనుమూరు ఎస్ఐ అనిల్‌కుమార్, ఎన్ఆర్‌పేట ఎస్ఐ యు.ప్రతాప్‌రెడ్డి, తాలుకా స్టేషన్ ఎస్ఐ రామకృష్ణల సారధ్యంలో పోలీసులు మంగళవారం 17 లక్షల రూపాయల విలువైన ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకొని నలురుగు ఎర్రస్మగ్లర్లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వివరాలిలా వున్నాయి. పెనుమూరు మండలం పెనుమూరు-దేవళంపేట రోడ్డులోని కొత్త రోడ్డు వద్ద మంగళవారం తెల్లవారుజాము పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా నేంద్రగుంట వైపు నుండి దేవళంపేట వైపుకు ఒక నెంబర్ ప్లేటు లేని టాటా సుమో వాహనం వచ్చింది. ఈ వాహనంను నిలిపి తనిఖీ చేయడానికి పోలీసులు ప్రయత్నించగా వాహన డ్రైవర్ వాహనంను అతివేగంగా నడుపుతూ పోలీసులపైకి వచ్చాడు. పోలీసులు వాహనం నుండి తప్పించుకోగా వాహనం నడుపుతున్న డ్రైవర్ అదుపు తప్పి వాహనంను రోడ్డు ప్రక్కన నిలుపుదల చేశారు. పోలీసులు వాహనంలో వున్న వారిని పట్టుకోవడానికి ప్రయత్నించగా వారు పారిపోవడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో పోలీసులు వాహనంలో వున్న నలుగురు వ్యక్తులను వెంబడించి పట్టుకొని వాహనంను తనిఖీ చేయగా అందులో 17 లక్షల రూపాయలు విలువ చేసే ఎర్రచందనం దుంగలు కన్పించారు. వాహనంలోని 18 ఎర్రచందనం దుంగలను పోలీసులు స్వాధీనం చేసుకొని నలుగురు నిందితులను అరెస్టు చేశారు. ఈ కేసులో పోలీసులు ఎర్రచందనం దుంగనం అక్రమ రవాణాకు పాల్పడుతున్న జిడినెల్లూరు మండలం వడ్డిగుడిసెలు గ్రామంకు చెందిన ఎ.మంజునాథ్(23), ఎ.హరిప్రసాద్(21), పెనుమూరు మండలం గుత్తావాండ్లవూరుకు చెందిన దేరంగుల దేవేంద్ర(27), పలమనేరు గుడ్డూరు కాలనీకి చెందిన సి.క్రాంతి(30)లను అరెస్టు చేశారు.

## జగనన్న మన ముఖ్యమంత్రిగా ఉండడం మన అదృష్టం : మంత్రి రోజా



విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న మంత్రి రోజా

నగరి, డిసెంబరు 27 ప్రభాతవార్త:

నగరి పట్టణంలోని పీసీఎన్ హైస్కూలులో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు మంగళవారం మంత్రి రోజా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మన ముఖ్యమంత్రిగా ఉండడం మన రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టమని అన్నారు. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు లేకుండా పిల్లలు చదువు కోవడానికి ఇబ్బందులు పడేవారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బైజూస్ విద్యా కంటెంట్‌తో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 4,59,564 మంది విద్యార్థులు, 59,176 మంది ఉపాధ్యాయులు మొత్తం 5,18,740 మందికి ట్యాబ్‌లు విలువ రూ.688 కోట్లు బైజూస్ ఫ్రీ లోడెడ్ కంటెంట్ విలువ రూ.778 కోట్లు మొత్తం రూ.1,466 కోట్లు వినియోగించినట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్ర, మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లు, ఎంపీపీ, వైస్‌ఎంపీపీలు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, ఎంపీడీవో, మండల విద్యాశాఖ అధికారి, ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాయజ్ఞంలా ఆలయ శుద్ధి



తిరుమల, డిసెంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:

ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని మంగళవారం ఉదయం శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనాన్ని టిటిడి అధికారులు మహాయజ్ఞంలా నిర్వహించారు. 2023 జనవరి 2వతేదీ వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా మంగళవారం ఉదయం 6గంటల నుంచి ఆలయంలోపల పవిత్రంగా శుద్ధి చేశారు. ఆనందనిలయం మొదలుకుని మహద్వారం వరకు పవిత్రమైన జలంతో శుద్ధి చేశారు. అనంతరం మూలవిరాట్టు కు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇన్‌ఛార్జి ఇఓ అనిల్‌కుమార్‌సింఘాల్, బోర్డు సభ్యులు మధుసూదన్‌యాదవ్, ఇన్‌ఛార్జి అదనపు ఇఓ వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహకిశోర్, ఎస్వీబిసి సిఇఓ షణ్ముఖకుమార్, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, అర్చకులు పాల్గొన్నారు.

### కడపల్లిలో కరోనా

శాంతిపురం, డిసెంబరు 27 ప్రభాతవార్త

*శాంతిపురం మండలం కడపల్లిలో 50 సంవత్సరాల వ్యక్తికి కరోనా పాజిటివ్ వచ్చింది. ఇతను కుప్పంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్సకోసం వెళ్లగా అక్కడ పాజిటివ్ వచ్చినట్లు నిర్ధారణ అయింది. ప్రస్తుతం ఆ వ్యక్తి తిరుపతి స్విమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలియగానే మండలంలో ఒకసారిగా అలజడి ఏర్పడింది.*

## విద్యుదాఘాతానికి మహిళ మృతి

### - కాపాడబోయిన వ్యక్తికి తీవ్ర గాయాలు

వెదురుకుప్పం, డిసెంబర్ 27 ప్రభాతవార్త :



విద్యుదాఘాతానికి గురై మహిళ మృతి చెందిన సంఘటన మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు .... మండలంలోని మాంబేడు పంచాయితీ పరిధిలోని ధర్మాచెరువుకు చెందిన గీత(27) విద్యుత్ తీగ తగిలి అక్కడికక్కడే మృతి చెందిన్నట్లు తెలిపారు. ధర్మాచెరువు సమీపంలో మామిడి తోటలో పశువులను మేపడంకు వెళ్ళగా అక్కడ విద్యుత్ తీగలు చేతికి అందేంత ఏత్తులో ఉండటంతో ప్రమాదవశాత్తు చేయి తగిలి తీవ్రంగా గాయా లు కావడంతో ఘటన స్థలంలో మృతి చెందినట్లు చెప్పారు. కాగా ఘటన చూసిన కసవనూరుకు చెందిన ఓ వ్యక్తి కాపాడటంకు వెళ్ళి కర్ర సాయంలో గీతను తప్పించడంకు ప్రయత్నించగా విద్యుత్ సరఫరా కావడంతో ఆయన తీవ్రంగా గాయాలుపాలైన్నట్లు తెలిసింది. సంఘటన పై పోలీసులకు ఫిర్యాదు చేసిన్నట్లు చెప్పారు. కాగా గాయాలైన వ్యక్తిని చికిత్స కొరకు తిరుపతి రూయా ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన మహిళను శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విద్యుత్‌శాఖా అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రమాదం జరిగిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ తీగలు నిర్వహణలో విద్యుత్‌శాఖాధికారులనిర్లక్ష్యం తెలుస్తుందని వాపోయారు. అధికారులు నిర్లక్ష్యం వీడి విద్యుత్ తీగలను నిర్వహణ చేపట్టి ప్రమాదం నుంచి ప్రజలను కాపాడాలని డిమాండ్ చేశారు. అలాగే మృతి చెందిన గీత కుటుంబంను ప్రభుత్వం ఆర్థికపరంగా ఆదుకోవాలని కోరారు. సమాచారం తెలిసి జడ్పీటిసి సుకుమార్ ఘటన స్థలంకు చేరకుని మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రభుత్వపరంగా ఆదుకుంటామన్నారు. మృతి సమాచారం తెలిసి ధర్మాచెరువులో విషాదచాయాలు అలుముకున్నాయి.

### ఉష్ణోగ్రతలు

27/12/2022



- తిరుపతి 29డిగ్రీలు
- చిత్తూరు 30 డిగ్రీలు
- మదనపల్లి 25 డిగ్రీలు
- శ్రీకాళహస్తి 30 డిగ్రీలు
- వెంకటగిరి 30 డిగ్రీలు
- గూడూరు 30 డిగ్రీలు

### బంగారం ధరలు

27/12/2022



22 క్యారెట్స్ 1గ్రాము రూ. 5,090

24క్యారెట్స్ 1గ్రాము రూ.5,552

### కోడిగ్రుడ్ల ధరలు

27/12/2022



కోడిగ్రుడ్డు :రూ.6.00

1 డజను: రూ.72.00

## బంగారు దుకాణం చోరీ దొంగ అరెస్టు

### 31.79 లక్షల విలువ జేసే 637 గ్రాములు బంగారం, 4983 వెండి స్వాధీనం



తిరుపతి క్రైం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

బంగారు దుకాణానికి కన్నం వేసి చోరీ చేసిన దొంగను వెంకటగిరి పోలీసులు అరెస్టు చేసారు. మంగళవారం తిరుపతి జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుడి వివరాలను మీడియాకు ఎస్పి పరమేశ్వర రెడ్డి వెల్లడించారు. ఎల్విన్నాయుడు వెంకటగిరి మండలం, ఆర్‌విఎం స్కూల్‌సమీపంలో బంగారు దుకాణం, కుదువ వ్యాపారం నిర్వహి స్తున్నాడు. డిసెంబర్ 9న రాత్రి దుకాణం మూసివేసారు. అర్ధరాత్రి గుర్తు తెలి యని వ్యక్తి దుకాణం వెనుక వైపు గోడకు కన్నం వేసి 600 గ్రాముల బంగారం ఆభరణాలు, 5 కేజీలు వెండి వస్తువులు 50 వేలు నగదు చోరీ చేశారు. బాధితుడు ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసారు. చోరీ వెంకటగిరిలో సంచలనం సృష్టించింది. కేసు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎస్పీ, క్రైం అదనపు ఎస్పి విమల కుమారి, గూడూరు డిఎస్‌పి సూర్యనారా యణ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి కేసును త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నింది తుడి కోసం ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళ నాడు, తెలంగాణ, పలు ప్రాంతాలలో గాలిం చారు. నిందుతులు బాలయ్యపల్లి మండలం, జయంపు గ్రామం, హరిజనవాడకు చెందిన నూకతోటి వెంకయ్యను (22), బాలయ్యపల్లి మండలం అలిమిలి గ్రామానికి దారిలో వెంకట గిరి సిఐ రామకృష్ణ, తన సిబ్బందితో అదుపు లోకి తీసుకొన్నారు. 637 గ్రాముల బంగారం, 4982 గ్రాములు వెండి, 13 వేలు నగదు, ఆటో, చోరికి ఉపయోగించిన గునపము స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు పైవెంకటగిరి, బాలయ్యపల్లి, గూడూరు టూ టౌన్, గూడూరు వన్ టౌన్, పోలీస్ స్టేషన్ పరిధిలో కేసులలో నిందుతుడుగా ఉన్నాడు. కేసు చేధించడంలో ప్రతిభ కనబరిచిన సిఐ రామకృష్ణ గూడూరు రూరల్ సిఐ దశరథ రామారావు, గూడూరు పట్టణ సిఐ హజరత్ బాబు, ఎస్ఐ జిలాని భాష, సిబ్బంది రాజు, వెంకటేశ్వర్లు, జిలాని, విష్ణు, శివకుమార్, సాయి కృష్ణ, శివనారాయణలను ఎస్పి అభినందించి రివార్డులు అందజేసారు.

# దర్శన టోకెన్‌తోనే కొండకు రండి !

### -భక్తులు మాస్క్‌ధరించాలి
### తిరుమలలో సాఫీగా వాహనాల పార్కింగ్
### జనవరి 1వతేదీ నుంచే వైకుంఠద్వార దర్శనాల టోకెన్లు జారీ
### టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి

తిరుమల, డిసెంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:

దేశంలోని పలు ప్రాంతాల నుంచి వైకుంఠద్వార దర్శనాలకు విచ్చేసే భక్తులు కొండపై దర్శన ఏర్పాట్లు తెలుసుకుని, సర్వదర్శనం టోకెన్ తీసుకుని రావాలని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి తెలిపారు. దర్శనాలకు టోకెన్‌లపై రోజు, సమయం కేటాయిస్తారని, ఆ నిర్ణీత సమయానికి తిరుమలకు చేరుకుని ప్రశాంతంగా పవిత్రమైన వైకంఠద్వార దర్శనం చేసుకోవాలన్నారు. తిరుమలకు వచ్చే భక్తులు ముఖ్యంగా జనవరి 1వతేదీ నుంచి 11వతేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనాలకు వస్తున్న భక్తులు తప్పని సరిగా మాస్క్ ధరించి రావాలని ఛైర్మన్ సుబ్బారెడ్డి కోరారు. తిరుమలలో భక్తులకు చేపట్టిన దర్శనం విధానం, సౌకర్యాలు, పాటించాల్సిన నిబంధనలపై మంగళవారం సాయంత్రం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి సీనియర్ అధికారులు, మీడియాప్రతినిధులతో కలసి టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇన్‌ఛార్జి ఇఓ అనిల్‌కుమార్‌సింఘాల్, తిరుపతి జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం. సివిఎస్ఓ నరసింహకిశోర్, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి, ఆలయ వర్గాలతో కలసి కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి పలు అంశాలను ఛైర్మన్ సుబ్బారెడ్డి వెల్లడించారు. జనవరి 2,3,తేదీల్లో తిరుమలలో స్వర్ణరథం, చక్రస్నాన మహోత్సవం జరుగుతాయన్నారు. తిరుపతిలో 9చోట్ల వైకుంఠద్వార దర్శనాలకు ఆఫ్‌లైన్‌లో దర్శన టోకెన్లు జారీని 1వతేదీ ప్రారంభిస్తామన్నారు. ఇప్పటికే టిటిడి అధికారులు తిరుపతిలో ఏర్పాటుచేయనున్న ఈ ప్రత్యేక కౌంటర్ల వద్ద ఏర్పాట్లు చేశారు. తిరుపతిలోని తొమ్మిదికేంద్రాల్లో రోజుకు 50వేల ఎస్ఎస్‌డి టోకెన్లు జారీచేస్తారు. తిరుపతిలో శ్రీనివాసం, విష్ణునివాసం, గోవిందరాజస్వామిసత్రాలు, అలిపిరి భూదేవి కాంప్లెక్స్, రామచంద్రపుష్కరిణి, బైరాగిపట్టెడ మహాత్మాగాంధీ ఉన్నతపాఠశాల, ఎంఆర్‌పల్లిలో జడ్పీహైస్కూల్, జీవకోన హైస్కూల్, మరో కౌంటర్‌ను తిరుపతి వాసుల సౌలభ్యంగా తుడ మైదానంలో ఏర్పాటు చేశారు.



# జనం మెచ్చుకునే నాయకుడు జగనన్న

## శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి

శ్రీకాళహస్తిరూరల్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

జనం మెచ్చుకుంటున్న నాయకుడు జగనన్న. ఆయన పాలన పాతికేళ్లకన్నా అధికమే అని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధ నరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన ఆయన స్వగ్రామమైన శ్రీకాళహస్తి మండలం అమ్మపాళెంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'లో నిర్వహించారు. ఆయనకు గ్రామంలో అఖండ స్వాగతం పలికారు. గ్రామ నాయకుడు ఈశ్వరరెడ్డి సారథ్యంలో బారీ స్వాగతం ఏర్పాటు చేసారు. గ్రామ పొలిమేరల నుంచి మేళ తాళాలు, సంబరాలుగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శాసనసభ్యుడు మధుసూదనరెడ్డి తన సహజ ధోరణి లోమాట్లాడుతూ జగనన్న సంక్షేమపథకాలతో ప్రతి ఇల్లు ఆర్థికంగా నిలదొక్కుకుందన్నారు. ఏ ఇంటికి కూడా రూ.5లక్షల కన్నా



తక్కువ ఆదాయం చేకూరలేదన్నారు. జగనన్న పానలలో పథకాలు నిరంతరమని ఎన్ని కష్టాలొచ్చినా, కన్నీళ్లు ఎదురైనా నిరుపేదలకు అందించే పథకాలకు లోటు రానివ్వరని ఎంఎల్ఏ గ్రామ ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ప్రతిపక్షం పని గట్టుకొని విష ప్రచారం చేస్తున్నారు. కానీ ప్రజలు అందుకు స్పందించటం లేదన్నారు. నిరుపేదల కోసం జగనన్న పడుతున్న శ్రమ ఇంతా అంత కాదన్నారు. నియోజకవర్గంలో ఏ ఒక్కరు గూడు లేని వారుండకూడదనే పాతిక వేల ఇళ్ళు మంజూరు చేసామని మధుసూధరెడ్డి వివరిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో కందాటి ఈశ్వరరెడ్డి, కె.యుగంధర్‌రెడ్డి, పి.చంద్రారెడ్డి, రఘుకేశవ రెడ్డి, మధుసూధనరెడ్డి, హరిరెడ్డి, గిరిధర్‌రెడ్డి, శివారెడ్డి, చిట్టి, తేజరెడ్డి, మాధవ, సర్పంచ్ అంకయ్య, వినీత్, రవీంద్రరెడ్డి, సాయిరెడ్డి, ఎంపిడిఓప్రేమ్‌కుమార్ సచివవాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## శిల్పగురు అవార్డు గ్రహీతకు సత్కారం

శ్రీకాళహస్తి, డిసెంబర్ 27 ప్రభాతవార్త



ప్రముఖ కలంకారి కళాకారుడు శిల్పగురు రాష్ట్రపతి అవార్డు గ్రహీత శ్రీనివాసులురెడ్డిని మంగళవారం వన్నెకులక్షత్రియ సేవా సంఘం గౌరవాధ్యక్షులు జ్ఞానాంబవారి బుజ్జిరెడ్డి దుశ్శాలువ, పూలమాలతో పాటు పూలకిరీటంతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్నెరెడ్డి కులంలో పుట్టి క్రమశిక్షణతో కలలపై పట్టు సాధించి దేశంలోని అత్యంత ప్రధానమైన శిల్పగురు అవార్డును భారత ఉప రాష్ట్రపతి చేతులమీదుగా అందుకోవడం వన్నెకులక్షత్రియ జాతికే గర్వకారణం అన్నారు. అవార్డు గ్రహీత శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ అవార్డుతో తనపై బాధ్యత మరింత పెరిగిందన్నారు. కార్యక్రమంలో మధురెడ్డి, జీవికెరెడ్డి, శ్రీకృష్ణచారి టబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు మునికృష్ణారెడ్డి, చెంచురెడ్డి, కృష్ణారెడ్డి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## ధనుర్మాసం ఆలయ సందర్శనకు పర్యాటకశాఖ సిద్ధం

తిరుపతి, డిసెంబర్ 27ప్రభాతవార్త:



రాష్ట్ర పర్యాటకశాఖ ఆధ్వర్యంలో తిరుపతి డివిజనల్ పరిధిలో ఈనెల 31, జనవరి 1, 7, 8,14, జనవరి 15తేదీల్లో దనుర్మాసం సందర్భంగా రాష్ట్రంలోని పలు ఆలయాల సందర్శనకు పర్యాటకశాఖ ఏర్పాట్లు చేసిందని టూరిజం డిఎం గిరిధర్‌రెడ్డి తెలిపారు. భక్తులు 0877-2289123, 9848007033 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

## బిల్ చెల్లించక, ప్రారంభోత్సవం చేయక..!

ఇంజనీరింగ్ అధికారి నిర్లక్ష్యం: పాలకులకు శాపం

శ్రీకాళహస్తిరూరల్, డిసెంబర్ 27 ప్రభాతవార్త




శ్రీకాళహస్తి మండల పరిషత్‌లో ఇంజనీరింగ్ విభాగం నిర్లక్ష్యం తప్పిదాలు పాలకులకు పరిపాల నకు శాపంగా మారింది. మండలంలో సచివాలయ భవనాలు, రైతుభరోసా కేంద్రం భవనాల నిర్మాణాలు చేసిన వారు బిల్లులు పూర్తిగా రాక తిప్పలు పడుతున్నారు. ఈ సమస్య ను బాధితులు స్థానిక శాసనసభ్యుని వద్ద మొరబెట్టుకుంటున్నా ప్రయోజనం లేకుండా పోతుంది. దాంతో పనులు చేసిన వారు లబోదిబో అంటున్నారు. ఈ నేపథ్యంలో తొండనాడు ఎగువ వీధిలో సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాన్ని రూ.62లక్షల అంచనాలతో అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు పనులు చేసారు. ఇందులో సుమారు రూ.52లక్షలు చెల్లింపు చేసారు. ఫైనల్ బిల్ కాలేదు. దాని కోసం పనులు చేసిన వారు ఇంజనీరింగ్ విభాగం కార్యాలయం చుట్టూ ఎఇఇ చుట్టూ ప్రదక్షిణలు చేసారు. శాసనసభ్యుని కార్యాలయానికి చక్కర్లు కొట్టారు. అక్కడేమో సంబంధిత ఇంజనీర్‌కు వెంటనే చెల్లింపులు చేయాలని ఆదేశించారు. కానీ ఆ ఇంజనీర్ పట్టించుకోలేదు. చివరకు పనులు చేసిన వారు స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేసారు. అక్కడ స్పందన వచ్చింది. కానీ ఉన్నతాధికారులకు సంబంధిత ఇంజనీర్ తప్పుడు సమాచారం అందించారు. పనులు పూర్తి కాలేదని వివరణ పంపారు ఇంజనీర్.

***పనులు పూర్తికాకుండానే ప్రవేశించేశారా?***

సచివాలయ భవనాలు పూర్తి కాకుండానే సంబంధిత సిబ్బంది ప్రవేశించి ప్రభుత్వ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారా? అనేచర్చ మొదలైంది. అయితే పనులు చేసిన కాంట్రాక్టర్ ఒకవేళ ఇంకా పనులు చేయాలంటే లోపల ఉన్న కంప్యూటర్లు టేబుళ్ల తీస్తే పనులు చేస్తామని చెబుతున్నారు. కానీ సంబంధిత ఇంజనీర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు చోటు చేసుకున్నాయి. మరి బిల్లుల చెల్లింపుల్లో ఇంత నిర్లక్ష్యం అయితే పనులు చేసిన వారి పరిస్థితి ఏమిటన్నది ప్రశ్నార్థకం.

## సాంకేతికతను సద్వినియోగం చేసుకోండి..ఎంఈవో

శ్రీకాళహస్తి, డిసెంబర్ 27 ప్రభాతవార్త



నేటి కంప్యూటర్‌ప్రపంచంలో ప్రతి విద్యార్థి సాంకేతికను సద్వినియోగం చేసుకోవాలని విద్యాశాఖాధికారి ఆర్.భు వనేశ్వరి అన్నారు. మంగళ వారం పట్ట ణంలోని బాబుఅగ్రహారం మున్సిపల్ ఉన్నతపాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ట్యాబులను పంపిణీచేశారు. కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు జ్ఞానప్ప అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా ఎంఈవో భువనేశ్వరి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యావ్యవస్థపై ప్రత్యేక శ్రద్ద పెట్టారని ప్రతి ఒక్కరు ఆంగ్లమాధ్యమం చదవాలన్న లక్ష్యంతో ఒకటోతరగతి నుంచి ఆంగ్లమాధ్యమం ప్రవేశపెట్టారన్నారు. విద్యార్థులు ఇచ్చిన ట్యాబ్‌లలో ఉన్న పాఠ్యాంశాలను చూసి చక్కగా నేర్చుకోవాలన్నారు. ట్యాబ్‌లో ఏవన్నా లోపాలు ఉన్నట్లు అయితే వెంటనే ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మూడున్నరేళ్ళలో ప్రజలకు చేసింది శూన్యం..తెదేపా

శ్రీకాళహస్తి, డిసెంబర్ 27 ప్రభాతవార్త



రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం ప్రజలకు మేలుచేసిందేమీ లేదని పట్టణ పార్టీ అధ్యక్షుడు విజయకుమార్ అన్నారు. తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబు నాయుడు, జాతీయ కార్యదర్శి నారాలోకేష్‌లు ఇచ్చిన పిలుపుమేరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జలసుధీర్‌రెడ్డి సూచనలతో మంగళవారం పట్టణంలోని 22వ వార్డు ఇన్‌ఛార్జి మరియు రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరుసుబ్రమణ్యం(బుజ్జి) వార్డులో ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణ అధ్యక్షుడు విజయకుమార్ ఇంటింటికి తిరుగుతూ ప్రస్తుత ప్రభుత్వంలో పథకాలు ఎలా ఉన్నాయి? గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పథకాలు ఎలా ఉన్నాయో ప్రజలను, యువతను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తిరుపతి తెలుగుదేశంపార్టీ పార్లమెంటు కోశాధికారి కంటా.రమేష్, పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు చక్రాల.ఉష, 22వ వార్డు ఇన్‌ఛార్జి మరియు రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరుసుబ్రమణ్యం(బుజ్జి), రైతు సంఘ పార్లమెంటు నాయకుడు ప్రకాష్‌నాయుడు, షాకిరాలీ, ప్రసాద్‌నాయుడు, పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు పోలూరుశ్రీనివాసులురెడ్డి, మాజీ ట్రస్టుబోర్డు సభ్యుడు వాకచర్ల గుర్రప్పశెట్టి, బషీర్, డివినారాయణ, తేజ, అనూష, చాంద్‌బాషా, షాజహాన్, కాసరం రమేష్, వజ్రంకిషోర్, మునీంద్ర, ఆర్ముగం, మాజీ టౌన్‌బ్యాంకు మాజీ సభ్యుడు ఖాదర్‌బాషా, మునిరాజయాదవ్, గోపి క్లస్టర్ యూనిట్ ఇన్‌ఛార్జులు, బూత్‌లెవల్ ఏజెంట్లు టిడిపి పార్టీ అధ్యక్షులు, తెలుగుదేశంపార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుని సేవలో తెలంగాణా అడిషనల్ డీజీపీ

కాణిపాకం, డిసెంబర్ 27 ప్రభాతవార్త:

తెలంగాణా అడిషినల్ డీజీపీ శ్రీనివాసరావు మంగళవారం కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ సూపరెండెంట్ శ్రీనివాస్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆయన స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆయనకు వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. ఆయన వెంట చిత్తూరు రూరల్ వెస్ట్ సీఐ శ్రీనివాసులు రెడ్డి, స్థానిక ఎస్సై మనోహర్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అగస్తీశ్వరాలయ కుంభాభిషేకం నిర్వహించండి

-శ్రీకాళహస్తీశ్వరాలయ ఛైర్మన్‌కు వినతి

తొట్టంబేడు, డిసెంబర్ 27 ప్రభాతవార్త

మండలంలోని పెద్దకన్నలిగ్రామంలో శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధ ఆలయంగా వెలసిన శ్రీదుర్గాదేవి సమేత శ్రీఅగస్తీశ్వరస్వామి ఆలయంలో మహాకుంభాభిషేకాన్ని నిర్వహించాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు. ప్రతి 12 సంవత్సరాలకు ఆలయాలకు మహాకుంభాభిషేకం నిర్వహించాల్సి ఉంది. అయితే ఈ ఆలయంలో 2005 జనవరి 28వ తేదీన అగస్తీశ్వరస్వామి పునఃప్రతిష్ట కార్యక్రమం, ఇదే నెల 30వతేదీన మహాకుంభాభిషేకాన్ని నిర్వహించారు . శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధ ఆలయంగా వెలసిన అగస్తీశ్వరాలయంలో ప్రతి ఏడాది మహాశివరాత్రి ఉత్సవాలు ఎంతో అంగరంగ వైభంగా నిర్వహిస్తారు. పురాతన ప్రసిద్దిచెందిన ఆలయానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. మహాకుంభాభిషేకం చేసి ఇప్పటికి 17సంవత్సరాలు పూర్తవుతున్నా ఆలయాన్ని పట్టించుకునే వారు లేరని గ్రామస్తులు, భక్తులు కోరుతున్నారు. మహాకుంభాభిషేకం నిర్వహించాలని శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ అంజూరుతారకశ్రీనివాసులకు తెలిపామని ఆయన స్థానిక శాసనసభ్యులు బియ్యపు మధుసూధన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు చర్యలుతీసుకుంటామన్నారు.

## అన్నదాతలకు సబ్సిడీలో వేరుశనగవిత్తనాలు పంపిణీ

తొట్టంబేడు, డిసెంబర్ 27 ప్రభాతవార్త



మాండోస్ తుఫాను వల్ల తీవ్రంగా నష్టపోయిన రైతులకు మంగళవారం ఇలగనూరు రైతు భరోసా కేంద్రంలో సబ్సిడీలో వేరుశనగ విత్తనాలను మండల వ్యవసాయాధికారి సురేంద్రరెడ్డి పంపిణీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని మల్లిగుంట గ్రామంలో 15 ఎకరాలు ఆరుమంది రైతులు పూర్తిగా ఇసుకమేటలు వేయడంతో పూర్తిగా నష్టపోయిన వారికి సబ్సిడీలో అందించామన్నారు. ఇక చిట్టత్తూరులో ఇద్దరు రైతులు విత్తనాలు పంపిణీచేశామన్నారు. మొత్తం 16ఎకరాల్లో ఇసుకమేటలు వేయడంతో నష్టపోయిన అన్నదాతలకు సబ్సిడీలో పంపిణీచేశామన్నారు. ఇక వరి 250ఎకరాల్లోను పూర్తిగా నష్టపోయారని గుర్తించామన్నారు. కార్యక్రమంలో రైతు భరోసా సిబ్బంది, అన్నదాతలు పాల్గొన్నారు.

## 132మంది ఫించనుదారులు అనర్హులుగా గుర్తింపు?

తొట్టంబేడు, డిసెంబర్ 27 ప్రభాతవార్త



మండలంలోని పలు పంచాయతీల్లోని గ్రామాలకు చెందిన 132మంది ఫించనుదారులకు అనర్హులుగా గుర్తించినట్లు సంబందిత అధికారులు తెలిపారు. అయితే వీరు నిజంగా అర్హులా కాదా అని సంబంధితశాఖాధికారులు ఇచ్చే నివేదికను బట్టి ఉంటుందన్నారు. తొట్టంబేడు మండలంలో మొత్తం6342 ఫించన్లు ఉండగా వీటిలో ఒఎపి ఫించన్లు 3588, వితంతు ఫించన్లు 1381, వికలాంగ ఫించన్లు 870, చేనేత కార్మికుల ఫించన్లు 104, డప్పు కళాకారుల ఫించన్లు 58, ఒంటరి మహిళ ఫించన్లు 72, మత్యకారుల ఫించన్లు 5, డిఎంహెచ్ఓ ఫించన్లు 87, సికెడియు ఫించన్లు 16, అభయహస్తం ఫించన్లు 161 ఉన్నాయి. ఇవికాకుండా 330 ఫించన్లు మంజూరు అయినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్లు ఉన్నవారికి, ఎక్కువ వ్యవసాయ భూములు ఉన్నవారికి, మరియు సొంత ఇళ్ళు 900స్క్వయర్‌ఫీట్స్(సుమారు..రెండు సెంట్లు) ఉన్న వారిని గుర్తించడంతోపాటు విద్యుత్‌మీటర్లు ఎక్కువగా ఉన్న వారిని గుర్తించి వారి వివరాలు సంబందిత శాఖాధికారులకు విచారణకు పంపారు. వ్యవసాయ ట్రాక్టర్లు ఉన్నవారికి ఫించను అందుతుందన్నారు. సంబంధితశాఖ అధికారులు ఇచ్చే నివేదిక ప్రకారం ఫించన్లు అందించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఎంవిఐ అధికారి ఇచ్చిన సమాచారం మేరకు కార్లు ఉన్నవారికి 10మందిని గుర్తించి వారు ఫించన్‌కు అనర్హులుగా గుర్తించారని తెలిపారు. పూర్తిసాయిలో సంబందత అధికారులుసమాచారం ఇచ్చాక నివేదికను ఉన్నతాధికారులుకు అందిస్తామన్నారు.

## ఒక్క ఛాన్స్ అంటూ రాష్ట్రాన్ని దోచుకున్నారు..తెదేపా

తొట్టంబేడు, డిసెంబర్ 27 ప్రభాతవార్త



ఒక్క ఛాన్స్ అంటూ రాష్ట్రాన్ని దోచుకున్నారని తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షుడు గాలిమురళీనాయుడు అన్నారు. తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబునాయుడు, జాతీయ కార్యదర్శి నారాలోకేష్‌లు ఇచ్చిన పిలుపు మేరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జలసుధీర్‌రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని పెన్నలపాడు పంచాయతీలో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంను మండలపార్టీ అధ్యక్షుడు గాలిమురళీనాయుడు ఆధ్వర్యంలోనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ బొజ్జలగోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జలబృందమ్మ గ్రామాన్ని దత్తత తీసుకుని పంచాయితీలోని కొన్నలి గ్రామానికి రోడ్డు సౌకర్యం, ఎంపి నిధులతో సిసిరోడ్లు సౌకర్యం, వాటర్‌ప్లాంటును ఏర్పాటు చేయడమే కాకుండా పంచాయతీలోని వృద్దాప్య ఫించన్లు, వితంతు ఫించన్లు, ఒంటరి మహిళ ఫించన్లు, విద్యుత్‌లైన్లు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. పెన్నలపాడు దగ్గర ఉన్న స్వర్ణముఖినదిలో ఇసుకరీచ్‌ను ఏర్పాటు చేసి స్థానిక కూలీలకు ఉపాధి కల్పించిన ఘనత కూడా తెలుగుదేశంపార్టీదే అన్నారు. తిరుపతి పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు చక్రాల.ఉష మాట్లాడుతూ ఇదేం కర్మ కార్యక్రమానికి విచ్చేసి మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ పేరుతో రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని నేడు నిరుపేదలు కూడా జీవనం సాగించే స్థితిలో లేరన్నారు. తకార్యక్రమంలో మాజీ పాలసరఫరా డైరెక్టర్ రామచంద్రనాయుడు, కుమారస్వామినాయుడు, బలరామనాయుడు, మురళీనాయుడు, శ్రీనివాసులు, ఈశ్వరయ్య, వెంకటేష్, వెంకటమ్మ, అనూరాధ, సుజాత, కృష్ణవేణి, విజయ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## బి.వి.పురంలో 'ఇదేంఖర్మ'

ఇచ్చేది కాగితం ముక్క: దోచుకుంటున్నది బంగారం

శ్రీకాళహస్తిరూరల్, డిసెంబర్ 27 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మండలం బివిపురం, గొల్లపల్లిల్లో మంగళవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా 'ఇదేం ఖర్మ' కార్యక్రమాలను నిర్వహించారు మాజీ మండల ఉపాధ్యక్షుడు తాటిపర్తి ఈశ్వరరెడ్డి సారథ్యంలో ఇదేం ఖర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అన్ని సమకూరుస్తున్నామంటున్న అధికార పార్టీ వారు ప్రజలపై మోపుతున్న పన్ను బాదుడు గురించి వివరించారు. మనకు కాగితం ముక్క ఇచ్చి ముఖ్యమంత్రి బంగారు పళ్లెం ప్రజల నుంచి దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. తెలుగుదేశం ప్రభుత్వ హాయంలో రైతులకు, దళిత, గిరిజనులకు ఉచితంగా విద్యుత్ అందిస్తే సంక్షేమ పథకాల అమలు ముసుగులో నిరుపేదలపై భారాన్ని మోపుతున్నారని ధ్వజమెత్తారు. పెన్షన్ పెంచుతున్నామని చెబుతున్న ప్రభుత్వం ఉన్న పెన్షన్లను రక రకాల కారణాలతో రద్దు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఈశ్వరరెడ్డితో పాటు మాజీ మార్కెటింగ్ కమిటి ఛైర్మెన్ చెంచయ్యానాయుడు, పార్టమెంట్ ప్రధాన కార్యదర్శి తాటిపర్తి రవీంద్రనాథ్‌రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, కృష్ణారెడ్డి, కృష్ణమనాయుడు, అశోక్ యాదవ్, వినోద్, చంద్రయ్య, మునిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయంతోనే కాపులకు సముచితస్థానం

-కాపునాడు కార్యక్రమంలో డాక్టర్ కరుణానిధి

తిరుపతి, డిసెంబర్ 27ప్రభాతవార్త:



రాష్ట్రంలో కాపులు సామాజిక న్యాయంతోనే సముచిత స్థానం దక్కించుకుంటారని, కాపులకు ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని కాపునాడు సమావేశంలో తీర్మానించారు. ఇతర రాష్ట్రాల్లో అతిపెద్ద సామాజిక వర్గాలు అధికారంలోకి వస్తున్నాయని, రాష్ట్రంలో మాత్రం అందుకు భిన్నంగా పరిస్థితులు వున్నాయన్నారు. రాజ్యసభసభ్యుడు జివిఎల్ నరసింహారావు బాలాజీ అధ్యక్షతన విశాఖలో జరిగిన సభకు తిరుపతి నుంచి కాపునాడునాయకుడు డాక్టర్ కరుణానిధి హాజరయ్యారు.

# తిరుపతి డివిజన్

## ఆర్కిలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా

కన్జర్వేషన్ అసిస్టెంట్‌గా ప్రవీణ్‌కుమార్

చంద్రగిరి, డిసెంబర్ 27 ప్రభాతవార్త:



ఆర్కిలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా చంద్రగిరి సబ్ సర్కిల్ కన్జర్వేషన్ అసిస్టెంట్‌గా ప్రవీణ్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు. చంద్రగిరి రాయలవారి కోటలోని కన్జర్వేషన్ కార్యాలయంలో సిఏగా విధులు నిర్వహిస్తున్న పి.బాలకృష్ణారెడ్డి అనంతపురం బదిలీపై వెళ్ళారు. ఈ నేపథ్యంలో ఒంగోలు సబ్ సర్కిల్‌లో సీనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రవీణ్‌కుమార్ ఇక్కడికి బదిలీ వచ్చారు.

## చెత్త నుండి సంపద కేంద్రాలను ఆధునీకరించండి

డిపిఓ రాజశేఖర్ రెడ్డి

చంద్రగిరి, డిసెంబర్ 27 ప్రభాతవార్త:



చెత్త నుండి సంపద సేకరణ కేంద్రాలను ఆధునీకరించాలని డిపిఓ రాజశేఖర్ రెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఇంజినీరింగ్, వేల్ఫేర్ అసిస్టెంట్స్‌కు ప్రణాబద్ధంగా పంచాయతీల అభివృద్ది అనే అంశంపై ఆయన అవగాహన కల్పించారు. పన్నులు సకాలంలో వసూలు చేయండి మీ పంచాయతీ అభివృద్దికి కృషి చేయండి అన్నారు. ప్రజల అవసరాలకు తగ్గట్టుగా అభివృద్ధి పనులపై సమీక్షించుకుని ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మావిళిరెడ్డిగారి హేమేంద్రకుమార్ రెడ్డి, ఎంపిడిఓ రమేష్‌బాబు పాల్గొన్నారు.

## గ్రామదేవత అంకాళపరమేశ్వరి ఆలయంలో ఓం శక్తి పూజలు

పుత్తూరురూరల్, డిసెంబరు 27 ప్రభాతవార్త:



పుత్తూరు మండల పరిధిలోని వేపగుంట గ్రామంలో వెలసిన గ్రామదేవత శ్రీ అంకాళపరమేశ్వర ఆలయంలో మంగళవారం ఓంశక్తి పూజలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు చేశారు. అలాగే ఆలయ ఆవరణలో హోంశక్తి భక్తులు విశేష పూజలు కుంకుమార్చన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పసుపు కుంకుమలు అందించారు. అమ్మవారికి కర్పూర హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

## జగనన్న పాలన పారదర్శకం : నాయి బ్రాహ్మణులు

రేణిగుంట, డిసెంబరు 27 ప్రభాతవార్త:



రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న పాలన కుల మతాలకు పార్టీలకు అతీతమై పారదర్శకంగా ఉందని పలువురు నాయి బ్రాహ్మణులు హర్షం వ్యక్తం చేశారు. రేణిగుంట మండలం, పట్టణానికి చెందిన సుమారు 40 మంది నాయిబ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు కుటుంబ సమేతంగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సమక్షంలో మంగళవారం వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే వీరందరికి వైకాపా కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల మతాలు, పార్టీలకతీతంగా పారదర్శక పాలన అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. నాయిబ్రాహ్మణ సంఘం పెద్దలు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి నియోజక వర్గంలో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, మండలంలో వైకాపా ఇన్‌చార్జి బియ్యపు పవిత్రరెడ్డి ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి పేద ప్రజల అభివృద్ధి కోసం చేస్తున్న కృషి అనిర్వచనీయమన్నారు. వైకాపా తీర్థం పుచ్చుకున్న వారిలో నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు నాగరాజు, సంతానం, శేఖర్, కరుణానిధి, ఆనంద్, భాస్కరయ్య, నిర్మల, మోహన్, నటరాజ్, రాధాకృష్ణ, వెంకటరమణ, అశోక్, మురళి, వేదవల్లి, వళ్లియమ్మ, హేమచంద్ర, పద్మావతి, మురుగేషన్, మునిరాజా, ఆర్ముగం, చెల్లయ్య, రవి, కన్నయ్య, రవి, దొరబాబు, కుమార్, రాజా, శ్రీధర్, పాంచాలి, చంద్ర, శైలేష్, గోపి పలువురు ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, వైకాపా సీనియర్ నేత తూకివాకం మాజీ ఎంపీటీసీ నాగ సుబ్రహ్మణ్యంరెడ్డి, రేణిగుంట పట్టణ వైకాపా అధ్యక్షుడు ప్రభాకర్, పార్టీ సీనియర్ నేతలు యోగేశ్వర్‌రెడ్డి, వార్డు మెంబరు రసూల్ తదితర పార్టీ నేతలు పాల్గొన్నారు.

## మీకు అండ జగనన్న, మదన్న

– మన్యం శ్రీనివాసులురెడ్డి

రేణిగుంట, డిసెంబరు 27 ప్రభాతవార్త:



అర్హులైన లబ్ధిదారులందరికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అండ ఉంటుందని తారకరామానగర్ వైకాపా ఇన్‌చార్జి మన్యం శ్రీనివాసులురెడ్డి(ఎంఎస్ఆర్) ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మంగళవారం రేణిగుంట మండలం తారకరామానగర్‌లో శ్రీనివాసులురెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఆ ప్రాంతంలోని వికలాంగులు, వయో వృద్ధులను, ఒంటరి మహిళలను, వితంతువులను గుర్తించి వారి పేర్లను వలంటీర్ల ద్వారా నమోదు చేయించారు. వృద్ధాప్య పింఛన్‌కు అర్హుడైన మునిరామయ్యకు తనకు తోచిన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయనతో పాటు షేక్ కాలేషా, జిలాని, వాసు, శ్రీను, శ్రావణ్, ధర్మ, చైత్ర, షాహిదా, దాసిన, రెడ్డెమ్మ, రాజేష్, మహేష్‌పాల్గొన్నారు.

## మహిళలకు వృత్తి విద్య, నైపుణ్య శిక్షణా కార్యక్రమం

తిరుపతి (విద్య), డిసెంబర్ 27, ప్రభాతవార్త



రియల్స్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో, రాస్ స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో మినిస్టర్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి ఆర్థిక సహాయంతో జనశిక్షణ సంస్థాన్ నిర్వహణలో తిరుపతి జీవకోనలో మహిళా సంఘ సభ్యులకు శారీ పెయింటింగ్‌లో వృత్తి, విద్య, నైపుణ్య శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జన శిక్షణ సంస్థాన్ డైరెక్టర్ మోహన్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఎదగాలనే ఆలోచనతో శారీ పెయింటింగ్ లాంటి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని కోరారు. రియల్స్ స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి సాకం కృష్ణమూర్తి మాట్లాడుతూ మహిళలు శారీ పెయింటింగ్ శిక్షణ శ్రద్ధగా నేర్చుకుని మంచి పేరుతో పాటు వారి కుటుంబానికి ఆసరాగా నిలబడాలని ఆర్థికపరంగా మంచి స్థాయికి చేరుకోవాలని, రాస్ సంస్థవారికి, రియల్స్ సంస్థ వారికి పేరు తెచ్చే విధంగా శిక్షణ పొందాలని కోరారు. అనంతరంప్రోగ్రాంఆఫీసర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ శిక్షణలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరు బాగా నేర్చుకుని పది మందికి నేర్పే విధంగా తయారు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రియల్స్ ప్రధానకార్యదర్శి ట్రైనింగ్‌టీచర్‌పద్మావతి, ట్రెజరర్‌ఉమామహేశ్వరి, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## 31న స్కూల్ గేమ్స్ అండర్ 19 షూటింగ్ బాల్ సెలక్షన్స్

తిరుపతి (క్రీడ), డిసెంబర్ 27, ప్రభాతవార్త

ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలో అండర్ 19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 31వ తేదిన రామకుప్పంలోని డా. బిఆర్ అంబేద్కర్ గురుకుల జూనియర్ కళాశాల మైదానంలో షూటింగ్ బాల్ జిల్లా జట్టును ఎన్నుకుంటారని అండర్ 19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యనిర్వాహక కార్యదర్శి జయరామయ్య తెలిపారు. ఇక్కడ సెలెక్ట అయిన జట్టు జనవరి 23న కర్నూలులో జరగబోవు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే వారు ప్రస్తుతం ఇంటర్మీడియట్ చదువుతున్న బాలబాలికలు మాత్రమే అర్హులన్నారు.

## నేడు తెలుగుగంగ నీరు సరఫరా వుండదు

తిరుపతి కార్పొరేషన్, డిసెంబర్ 27, ప్రభాతవార్త

తిరుపతి నగరంలో తెలుగుగంగ నీటి సరఫరా బుధవారం వుండదని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్ మంగళవారం తెలిపారు. నగరానికి తెలుగు గంగ నీటిని సరఫరా చేస్తున్న ప్రధాన నీటి వైపు మంగళం వద్ద లీకేజ్ అవుతున్నదని బుధవారం మరమ్మత్తులు చేసి గురువారం నుండి యధావిధిగా సరఫరా వుంటుందని మోహన్ తెలియజేసారు.

## సంపత్ ప్రదేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

శ్రీకాళహస్తి, డిసెంబర్ 27 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా పానగల్‌లో వెలసి భక్తుల పూజలందుకుంటున్న సర్వ సంపత్ ప్రదేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం టిటిడి ప్రచార పరిషత్ అధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా ఈ కార్యక్రమాలు నిర్వహించినట్లు టిటిడి ప్రచార పరిషత్ జిల్లా కార్యదర్శి రాజకుమార్ తెలిపారు. పురాతన, పురాణ ప్రసిద్ది చెందిన ఆలయం చాలా కాలం మరుగున పడిందని దాని మహిమను గుర్తించిన శ్రీకాళహస్తీశ్వరాలయం అభివృద్దికి పూనుకోవటం అభినందనీయం అన్నారు. అర్చకుల కుమార్ స్వామి మూలవిరాట్టుకు ప్రత్యేకంగా రుద్రాభిషేకాలు నిర్వహించారు. విశిష్ట అర్చనలు జరిపిన టిటిడడి ప్రచార పరిషత్ నిర్వాహకులు మహిళా భక్తులతో కలసి దీపార్చన కుంకుమార్చనలు జరిపించారు. తరువాత హరిద్వార్ నుంచి తీసుకొచ్చిన పంచముఖ రుద్రాక్షలను, పద్మావతి అమ్మవారి ఆలయంలో లక్ష కుంకుమార్చనలు నిర్వహించి కుంకుమను భక్తులకు పంపిణి చేసారు. ఈ కార్యక్రమాల్లో టిటిడి ధర్మప్రచార పరిషత్ జిల్లాకార్యదర్శిరాజ్‌కుమార్‌తో పాటు సభ్యులు గరికపాటి రమేష్‌బాబు, బాబు, డిల్లిబాబు, చింతామణి పాండు, లోకేష్‌యాదవ్, దశరథరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నింగినంటుతున్న నిత్యావసర వస్తువుల ధరలు

## టిడిపి మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి సింగు సుధ

చంద్రగిరి, డిసెంబర్ 27 ప్రభాతవార్త:

దేశంలో మరెక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో నిత్యావసర వస్తువుల ధరలు నింగినంటుతున్నాయని టిడిపి మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి సింగు సుధ విమర్శించారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పులివర్తి నాని ఆదేశాల మేరకు.. మండల పరిధిలోని పుల్లయ్యగారి పల్లి, బందార్లపల్లిలో మంగళవారం ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలపై పన్నులు విధించడంలో చూపుతున్న శ్రద్ధ పెరిగిన నిత్యావసర ధరలను



అదుపు చేయడంపై లేదన్నారు. సగటు సామాన్యుడు ఏదీ కొనే పరిస్థితి లేదంటూ దుయ్యబట్టారు. అదేవిధంగా పార్టీ మండల అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ పెద్దలు అభివృద్ధిని అటకెక్కించి, అవినీతిలో మునిగితేలుతున్నట్లు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా విభాగం జిల్లా ఉపాధ్యక్షురాలు లంకెళ్ళ లలిత, టిడిపి మండల ప్రవీణ్‌రాయల్, వీరంగారి రమేష్ రెడ్డి, పుల్లయ్యగారిపల్లి గ్రామకమిటీ అధ్యక్షుడు ఆనంద నాయుడు, నాగరాజ నాయుడు, సజ్జా పురుషోత్తం నాయు డు, ఆనందనాయుడు, భీమయ్య నాయుడు, గుర్రప్ప నాయుడు, కుమార్ నాయుడు, రాజేంద్ర నాయుడు, రమణ, భూలక్ష్మి, పాల్గొన్నారు.

